'అత్యాధునిక ప్రమాణాలతో సాధారణ ఆపరేషన్లతో పాటు ఎండోస్కోపి, మైక్రోస్కోపి లేజర్ సేవలు.. అంతర్జాతీయ వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్స్.. మైక్రోస్కోపిక్ చెవి సర్జరీలో టాప్...ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీలు.. టాన్సిల్స్ ఆపరేషన్లు.. ముక్కు ఆపరేషన్లు, అలర్జీ.. ఇలా ఇన్ని అత్యాధునిక వైద్య సేవలతో విరాజిల్లుతూ... ఆధునిక వైద్య సేవలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు అందిస్తూ.. చెవి, ముక్కు, గొంతు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ 10 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం, అత్యంత ప్రతిభ, ప్రావీణ్యంతో కొత్తగూడెం పట్టణంలోని డాక్టర్ బి.ఎస్.రావు ఈఎన్టీ హాస్పిటల్ ఈ ఘనత సాధించింది. చెవి, ముక్కు, గొంతు విభాగాలకు అత్యద్భుతమైన వైద్య సేవలు అందిస్తూ తనమైన శైలిలో యావత్ ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ములుగు, మహబూబాబాద్ తదితర ప్రాంతాల్లో సైతం కీర్తి గడించిదనడంలో అతిశయోక్తి కాదు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డా.బి.ఎస్ రావు కెరటం న్యూస్‌కు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యంగా చెవి, ముక్కు, గొంతు భాగాల్లో సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్యలు, సవాళ్లు, నివారణ పద్ధతులు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ఆయన మాటల్లోనే..

శామ్,
జూన్28(కెరటం ప్రతినిధి)



# ఈఎన్‌టిలో అత్యాధునిక వైద్య సేవలకు కేరాఫ్

# డా.బి.ఎస్.రావు

## మహానగరాలకు దీటుగా ఈఎన్‌టిలో వైద్య సేవలు

- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్న ఏకైక ఆస్పత్రి
- కొత్తగూడెం గుమ్మంలో లేటెస్ట్ టెక్నాలజీతో వైద్య చికిత్సలు
- 10 సంవత్సరాలుగా వేలాది ఆపరేషన్లు చేసిన రికార్డు
- చిన్న సమస్యలకు అతిగా యాంటిబయాటిక్స్ సరికాదు
- చెవిలో ఇయర్‌బడ్స్, తాళాలు లాంటివి పెట్టి తిప్పడం ప్రమాదం
- ఎక్కువ శబ్దాలు వచ్చే ప్రదేశాల్లో పని చేసే వారు తగిన జాగ్రత్తలు అవసరం
- ప్రముఖ వైద్యులు డా. బి.ఎస్ రావు, ఎం.ఎస్- ఈఎన్‌టి

### చిన్న సమస్యలకు అతిగా యాంటిబయాటిక్స్ సరికాదు..

ప్రస్తుతం వర్షాకాలం మొదలయ్యింది. కాబట్టి ఈ కాలంలో సర్వసాధారణంగా ఎదురయ్యే సమస్య జలుబు. దీన్నే ఎలర్జిక్ రైనైటిస్ అంటాం. దీని మూలంగా తలనొప్పి, ఒళ్లు నొప్పులు, ముక్కు నుంచి నీరు కారడం, జ్వరం వంటి లక్షణాలు ఉంటాయి. అయితే సాధారణంగా వచ్చే జలుబు ఒక వారం రోజుల్లో తగ్గుతుంది. అయినా తగ్గకుంటే మాత్రం సరైన వైద్యున్ని సంప్రదించి ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకానీ జలుబు చేసిందని.. జ్వరం వచ్చిందని త్వరగా తగ్గాలన్న భావనతో ఇష్టంవచ్చినట్టుగా యాంటిబయాటిక్స్ వాడకూడదు. అతిగా వాడడం వల్ల ప్రస్తుతానికి ఉపశమనం ఇచ్చినా ఇది మనిషి



ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. అందుకు సాధారణంగా మనం జలుబు తగ్గడానికి ఇంటి చిట్కాలు పాటించాలి. ఆవిరి పట్టడం, పారాసిటమాల్, సిట్రజిన్

వంటి మాత్రలు వేసుకోవాలి. జ్వరం కనుక మూడు రోజుల్లో తగ్గకుంటే సరైన వైద్యున్ని సంప్రదించాలి.

**చెవిలో ఇయర్‌బడ్స్, తాళాలు లాంటివి పెట్టి తిప్పడం ప్రమాదం**

మనం మాట్లాడే మాటలకు అసలైన మూలం వినికిడి. ఆ వినికిడి సరిగా లేకుంటే మాట లేదు. అందుకే మనిషి ప్రస్థానంలో వినికిడికి అంత ప్రాధానత్య ఉంది. చాలా మంది చెవిలో గుబిలి ఉందని పిన్నీసులు, తాళాలు, ఇయర్ బడ్స్, కోడి ఈకలు వంటివి పెట్టి తిప్పుతారు. ఇది చాలా ప్రమాదకరం. ఇలా చేయడం మూలంగా కర్ణబేరి పొర దెబ్బతినడమే కాకుండా చెవి లోపల గాయం అయ్యి అలర్జీలు, ఇన్‌ఫెక్షన్లు వస్తుంటాయి. ఇంకొంతమంది చెవిలో కొబ్బరినూనె వంటివి వేస్తుంటారు. ఇది కూడా చెవికి హాని చేస్తాయి. సాధారణంగా చెవిలో గుబిలి ఉంటే ఆటోమాటిక్‌గా





బయటికి వస్తుంది. ఒకవేళ చెవి లోపలే ఉంటే వాటికి ప్రత్యేకంగా చెవిలో వేసుకునే డ్రాప్స్ ఉంటాయి. వాటిని సరైన వైద్యుల సూచనల మేరకు వాడాలి.

**వ్యక్తిగత వైద్యం ఆరోగ్యానికి హానికరం...**

మనం ప్రతిరోజూ సరైన జాగ్రత్తలు తీసుకున్నా.. అనారోగ్య సమస్యలు వస్తే.. వ్యక్తిగత వైద్యం చేయకుండా ఈఎన్‌టి వైద్యున్ని సంప్రదించాలి. ఎలర్జీలకు దూరంగా ఉండాలి. సాధారణ జలుబు అయినా మాస్క్ వాడాలి. ఎందుకంటే మన ద్వారా ఇతరులకు వైరస్‌లు సోకి ఇబ్బందులు కలిగించకుండా చూసుకోవాలి. ఎక్కువ శబ్దాలు వచ్చే ప్రాంతాల్లో పనిచేసేవారు తప్పనిసరిగా ఇయర్ ప్లగ్స్ పెట్టుకోవాలి. లేకుంటే కర్ణబేరికి హాని కలిగి వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత ఉంటే వ్యాధులకు దూరంగా ఉన్నట్టే.

## ఈఎన్టీలో మహానగరాలకు దీటుగా వైద్య సేవలు..

చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన సమస్య తీవ్రతరమైతే రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా అత్యాధునిక ఈఎన్టీ వైద్యాన్ని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచాము. మా హాస్పిటల్లోనే అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన వైద్యం అందరికీ అతి తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంది. అధునాతన ఎక్విప్మెంట్ ఇక్కడ మెరుగైన వైద్యం అందుబాటులోకి వచ్చింది. అతితక్కువ ఖర్చుతో అన్ని వర్గాల ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందిస్తున్నాం.

**- డా.బి.ఎస్.రావు**